## జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో రెండో రోజు కోటికుంకుమార్చన మహాయజ్ఞం





**బుచ్చి జూలై 2, ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిలో బుధవారం నుండి కోటికుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దల నడుమ ప్రారంభించారు. గురువారం రెండోరోజు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు దాతల సహకారంతో కోటి కుంకుమార్చన మహా యజ్ఞానాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఉదయం 6 గంటలకు గోపూజా కార్యక్రమంతో కోటి కుంకుమార్చన మహా యజ్ఞానాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమం 11 రోజులు పాటు జరుగుతుందని చెప్పారు. ఈకార్యక్రమం కంచికామకోటి పీఠాదిపతులు శ్రీశ్రీశ్రీ విజేయంద్రసరస్వతీ స్వామి ఆశీస్సులతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో కార్య క్రమాలన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజ్యసభ్య సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గోపూజా కార్యక్రమంతో పూజ కార్యక్రమాలు ప్రారంభించారు. అలాగే చెన్నై నగరానికి చెందిన వల్లూరు రవీంద్రరెడ్డి, కామక్షమ్మ దంపతులు, పిడూరు శంకర్‌రెడ్డి, స్మిత దంపతులు, కొలాన్ రాజారెడ్డి, దంపతులు కూడా పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ దాతలందరు దేవస్దానానికి అనేక రకాలుగా సహాయసహకారాలు అందించి వున్నారు. ఈ మద్యనే మహాకుంభాభిషేకం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, గుంటూరు కామేశ్వరీ, బట్టేపాటి విజయమ్మ, కాగొల్లు పద్మ, ముంగరశివకుమార్, ఎక్స్ అఫిషియా సభ్యులు శ్రీశైలం శశిశేఖర్ శర్మ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**ఆలయ అర్చకులకు, సిబ్బందికి వస్త్రాలు బహుకరణ**

శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఆలయ అర్చకులకు, సిబ్బందికి 2 వందల మంది దంపతులకు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ చేతులు మీదుగా నూతన వస్త్రాలు అందించారు.

## పెనుబల్లి మహిళ హత్యకేసులో నిందితుడు అరెస్టు



**బుచ్చి జూలై 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో ప్రతిమ అనే మహిళ హత్యకేసులో నిందితుడ్ని అరెస్టు చేసినట్లు సిఐ రామారావు తెలిపారు. గురువారం స్దానిక విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ హత్యకేసును ఎస్ఐ వీరప్రతాప్ ఎంతో చాకచక్యంగా అనతికాలంలో చేదించి నిందితుడ్ని పట్టుకున్నట్లు తెలిపారు. పెనుబల్లికి చెందిన ప్రతిమ భర్త నుండి విడిపోయి తన తల్లిదగ్గర ఉంటుంది. గత కొన్ని రోజులుగా ప్రతిమ కనబడడం లేదని ఆమె చెల్లెలు ప్రత్యేషా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జొన్నవాడలోని పిహెచ్‌సి ఎదురుగా ఉన్న ఖాళీ స్దలంలో సగం పూడ్చి వున్న మహిళ మృతదేహాన్ని కుటుంబసభ్యులు గుర్తించారు. ఈవిషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్దలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రతిమ మృతి చెందడానికి కారణం పెనుబల్లి గ్రామానికి చెందిన మైపాడు పెంచలయ్య మద్యం మత్తులో ఆమెను అత్యాచారానికి పాలుపడుతున్నప్పుడు నోటిపై చెయ్యి అడ్డుపెట్టడంతో ఆమె ఊపి రాడకుండా చనిపోయిందని పోలీసులు తెలిపారు. మృతురాలి వద్ద ఉన్న కమ్మలు, గాజులు, వెండి పట్టీలను ముద్దాయి ఎత్తుకెళ్లి వాటిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయిని రిమాండ్‌కి తరలిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వీరప్రతాప్ సిబ్బంది ఉన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి బంగారు ముఖద్వారం



**బుచ్చి జూలై 20 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో పంచలోహాలతో బంగారు ముఖద్వారాలు ఏర్పాటు చేశారు. సుమారు 60 లక్షల రూపాయాలతో ఈ ముఖ ద్వారం ఏర్పాటు చేశారు. ఈముఖ ద్వారాలను ఒ అజ్ఞాత భక్తుడు అమ్మవారికి చేయించినట్లు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆయన సతీమణి పుట్టా లక్ష్మీకాంతమ్మ అమ్మవారికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటికుంకుమార్చన కార్యక్రమంలోభాగంగా సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా నెల్లూరుకి చెందిన శ్రీచైత్ర భరతనాట్యం ఆకట్టుకుంది.

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కాపునేస్తం పథకం కింద అర్హులైన వారికి నాల్గో విడత సాయం

**నెల్లూరు అర్బన్, జూలై 20, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాపునేస్తం పథకం కింద అర్హులన 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన కాపు, బలిజ, తెలగ, ఇంటరి కూలాలకు చెందిన మహిళా లబ్దిదారులకు వారికి ఒక్కొక్కరికి రూ.15వేలు నాల్గో విడద ఆర్ధిక సహాయం చేయుటకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఈడబ్ల్యుఎస్, సంక్షేమ శాఖ ఏపీ ట్రైలైన్ విడుదల చేశారు. జిల్లాలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులైన వారు అందరూ ఈనెల 22లోగా మీ గ్రామ వార్డు వాలంటీర్లను సంప్రదించి సంబంధిత సచివాలయం నందు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్ పర్యవేక్షణలో జరుగుతుందని తెలియజేశారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమైంది



**పొదలకూరు జులై 20 ప్రభాతవార్త** ప్రతి కుటుంబానికి అసరమైన సర్టిఫికేట్లన్ని ఒకే విడతలో సురక్ష కార్యక్రమం ద్వారా అందించడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రదమమని వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రశంసించారు. పొదలకూరు మండలం తాటిపర్తిలో డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన సందర్బంగా ఆయన మాట్లాడుతు ఏ ఒక్కరు సంక్షేమపధకాలకు దూరంగా కాకుండా ఉండాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

బారతదేశంలో 29 న రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా 2750 పించన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంద్ర ప్రదేశ్ మాత్రమే ఆయన కొనియాడారు. రాష్ట్రంలో 1.60 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత వైసిపికే దక్కిందని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి



**నెల్లూరు అర్బన్, జూలై 20, ప్రభాతవార్త** స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ కోరారు. ఓటర్ల జాబితా సవరణలో బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయ శంకరన్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలతో ఓటర్ల జాబితా సవరణపై గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడులూ ఈనెల 21 నుంచి బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారని బూత్ స్తాయిలో ఏజెంట్లు వారికి సహకరించి నసట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారవు తుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్లును నియమించాలని కోరారు. బీఎల్ఓలు ఈనెల 21 నుంచి వచ్చే నెల 21వరకు ఇంటింటికి తిరిగి ముందస్తు ఓటర్ల జాబితా సవరణ పనులను చేపడతారన్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో నమోదుకాని వారు, జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటర్లుగా నమోదు కావాల్సిన వారు, నివాసం మారిపోయిన వారు, చనిపోయిన వారి సమాచారాన్ని సేకరించి, ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేయడానికి చర్యలు చేపడతారని అన్నారు. ఒకే ఇంట్లో పది మందికి పైగా ఓటర్లు, వంద సంవత్సరాలు దాటిన ఓటర్లు ఉంటే కనుక క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ అక్టోబర్ 10 నాటికి పబ్లిష్ చేస్తామని, అక్టోబరు 17 నుంచి నవంబరు 31వరకు క్లైమ్‌లు అభ్యంతరాలు చేసుకోవచ్చని అన్నారు. డిసెంబరు 26 నాటికి క్లైమ్‌లు, అబ్జెక్షన్లు పరిష్కరించడం జరుగుతుంద న్నారు. వచ్చే ఏడాది జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎక్కడైనా పోలింగ్ స్టేషన్లు మార్పు చేయాల్సి ఉన్న ఓటర్ల జాబితా సవరణలో ఏవైనా సమస్యలు ఉన్నా ఈఆర్వోల దృష్టికి తీసుకురావాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి ఎన్నికల సంఘం 9 నెలల ముందే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టిందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ ఎన్నికల సంఘం జూన్ ఒకటో తేదీ నుంచి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని, నేటి నుంచి నెల రోజుల పాటు బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో తప్పులను గుర్తించి సరిదిద్దుతారని అన్నారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల వారు మాట్లాడుతూ ఒకే ఇంటికి సంబంధించిన ఓట్లు వేరు వేరు పోలింగ్ బూత్‌లో ఉంటున్నాయని, ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేటట్లు చూడాలన్నారు. వాలంటీర్ల ప్రమేయం లేకుండా, బీఎల్ఓలు ఒత్తిడులకు లొంగకుండా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో టీడీపీ పార్టీ ప్రతినిధులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, భవాని ప్రసాద్, వైసీపీ నుండి మురళీధర్‌రెడ్డి, బీజేపీ నుంచి వై.రాజేష్, శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి షేక్ ఫయాజ్, సీపీఎం నుండి మోహన్‌రావు, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి జి.సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 20, ప్రభాతవార్త** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఈనెల 29నుండి ప్రారంభం కానున్న రొట్టెల పండుగను నగర పాలక సంస్థ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించేందకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. రొట్టెల పండుగ నిర్వహణ ఏర్పాట్లను బారా షహీద్ దర్గాలో కమీషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రానున్న భక్తులను దృష్టిలో ఉంచుకుని దర్గా ప్రాంగణంలో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. షామియానాలు, కమాండ్ కంట్రోల్ విభాగం, వీఐపీ రిసెప్షన్, సీసీ కెమెరాలు, విద్యుత్ లైటింగ్, పారిశుధ్యం, స్త్రీలకు మరుగుదొడ్లు, పార్కింగ్, మహిళలకు రక్షణ, బారికేడ్లు నిర్మాణం, పోలీసుల పర్యవేక్షణ స్వర్ణాల చెరువు తీరం వెంబడి భద్రతా చర్యలు వంటి వివిధ అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుని రొట్టెల పండుగను ఘనంగా నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పండుగకు విచ్చేసిన భక్తులంతా క్రమశిక్షణగా రొట్టెలు మార్చుకునేలా, దర్గాలో మొక్కులు చెల్లించుకునేలా పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీస్పీ కార్పొరేషన్ ఎస్ఈ, డీసీపీ, ఆరోగ్యశాఖాధికారి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుడు ప్రజల కష్టాలు తెలుసుకున్నాడు.. ఇప్పుడు పరిష్కరిస్తున్నాడు



**నెల్లూరు అర్బన్, జూలై 20, ప్రభాతవార్త** తన పాదయాత్ర ద్వారా అప్పుడు ప్రజల కష్టాలు తెలుసుకుని.. ఇప్పుడు వాటిని పరిష్కరిస్తూ ఆదర్శవంతమైన పాలనను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ మండలం మాదరజు, గూడూరు సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పపర్సన్ అరుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజల కష్టాలను నేరుగా గమణించి, మన ప్రభుత్వం వచ్చిన వెంటనే వారి కష్టాలను తీర్చాలని సదుద్దేశంతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడట్టం ద్వారా ప్రజలకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. ఇంకా మిగిలిన సమస్యలను గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లు సత్వర పరిష్కారం కోసం నాలుగు వారాల వ్యవధిలో మండల స్థాయి అధికారులచే గ్రామ సచివాలయాలలో శిబిరాలు నిర్వహించి, పరిష్కరించడం జరుగుతుందని, గ్రామ ప్రజలందరూ అధికారులకు సహకరించి మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ, ఎంపీడీఓ, తహశీల్దార్, మండల అధికారులు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన మున్సిపల్ కార్మికులు




**నెల్లూరు కార్పొరేషన్, జూలై 20, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, అనేక సంవత్సరాల నుండి పరిష్కారం కాకుండా ఉన్న స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు) ఆధ్వర్యంలో నెల్లూరు నగర పాలక సంస్థలో మంచినీటి సరఫరా మినహా మిగతా అన్ని విభాగాలలోని కార్మికులు శుక్రవారం రోజు విధులు బహిష్కరించి నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. తొలుత బారాషాహీదా దర్గా గ్రౌండ్ నుండి కార్పొరేషన్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేస్తానని వాగ్దానం చేశారని, అధికారంలోకి వచ్చి నాలుగున్నారేళ్లు పూర్తి అవుతున్న పర్మినెంట్ చేసే దిశగా ఏ రకమైన చర్యలు చేపట్టలేదని అన్నారు. మున్సిపల్ కార్మికులను మోసం చేసిన గత ప్రభుత్వాలు ఏవి కూడా మనుగడలో లేకుండా పోయాయని అన్నారు. అధికారంలోకి రాజవడం కోసం జగన్‌మోహన్‌రెడ్డి ఇచిచన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ చేసేంత వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. జూలై 20,21వ తేదీల్లో అన్ని మున్సిపాలిటీలు కార్పొరేషన్ కార్యాలయాల ఎదుట రీలే దీక్షలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. జూలై 27వ తేదీ అన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాలు ముట్టడిస్తామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. వివిద రూపాల్లో పర్మినెంట్ చేసేంత వరకు మా పోరాటం కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ఉద్యోగులమైన మేము మా కార్యాలయానికి వెళ్తామని కోరగా కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. మున్సిపల్ కార్మికులు పోలీసు మధ్య తోపులాట జరిగింది. ప్రధాన గేటుతోసుకొని కార్మికులందరూ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోనికి చొచ్చుకొని వెళ్లారు. కార్పొరేషన్ కార్యాలయం రెండు ద్వారాలని మూసివేసి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు మున్సిపల్ కమీషనర్ వికాస్ మర్మత్ కార్యాలయానికి చేరుకుని కార్మికులతో చర్చలు జరిపారు. రాతపూర్వక హామీ కోసం కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, రూరల్ గౌరవ అధ్యక్షులు కిన్నెర కుమార్, జిల్లాకార్యదర్శి కే.పెంచల నరసయ్య, సీఐటీయు నాయకులు పి.సూర్యనారాయణ, కొండా ప్రసాద్, ఆర్.శ్రీనివాసులు, సంపత్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.అశోక్, దేశ మూర్తి, సునీల్, సుజాతమ్మ, కామాక్షమ్మ, వజ్రమ్మ, భాగ్యమ్మ, బాలు, కృష్ణ, ఆనంద్, గౌతమ్, వెంకటయ్య, షబ్బీర్, జయకుమార్, అధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష




**నెల్లూరు కార్పొరేషన్, జూలై 20, ప్రభాతవార్త** ప్రజా సమస్యలకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికి సంక్షేమం సాధ్యమని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. నగర పాలక సంస్థ నగర నియోజకవర్గం పరిధిలోని 9,51వ డివిజన్‌లో, రూరల్ నియోజకవర్గం పరిధిలోని 21,32,33వ డివిజన్‌లో గురువారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా నగర శాసనసభ్యులు, నగర పాలకసంస్థ కమీషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధారంగా లబ్దిదారులకు వివిధ ధృవీకరణ పత్రాలు అందజేశారు. అదే విధంగా జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాలలో ఆధార్ అప్‌డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. సచివాలయ శిబిరాలలో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్, హెల్ప్ డెస్క్ రిజిస్ట్రేషన్ డెస్క్‌ల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని కమీషనర్ వెల్లడించారు. జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా మొత్తం 11 సేవలను అందిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లు(కుల, నివాస ధృవీకరణ పత్రాలు), ఆధాయ ధృవీకరణ పత్రం, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తి పన్ను పేరు మార్పు చేర్పులు, వివాహ ధృవీకరణ పత్రం, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికేట్లు, ఆధార్ కార్డులో మొబైల్ నెంబరు అప్‌డేట్, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యులు పేర్ల తొలగింపు, చేర్పు లాంటిసేవలను అందించామని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమాలో నగర శాసనసభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, స్థానిక డివిజన్‌ల కార్పొరేటర్లు, వైసీపీ నాయకలు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్, అదనపు కమీషనర్ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పిస్తున్న ఎంఈఓ



**ఉలవపాడు, జూలై20, ప్రభాతవార్త** డ్రాప్ అవుట్ సర్వేలో భాగంగా ఉలవపాడు ఎంఈఓలు వరప్రసాద్‌రావు, రమణయ్య గురువారం ఉలవపాడు గ్రామంలోని కోటిరెడ్డి కుంట యానాది కాలనీలో సందర్శించి బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. బడికిపోని పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి చదువు యొక్క ప్రాముఖ్యతనుతెలియజేశారు. పిల్లలను చదివిస్తే మంచి ఉద్యోగాలు వస్తాయని దానితో వారి భవిష్యత్తు బాగుంటుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. అదేవిధంగా ఉలవపాడులోని సెయింట్ జోసెఫ్, శాంతినికేతన్ ప్రైవేటు పాఠశాలలను సందర్శించారు. ఇతర పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులను వెంటనే చైల్డ్ ఇన్ఫోలో చేర్చాలని పాఠశాల యాజమాన్యాలను ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిప ఫీజుల వివరాలును పాఠశాల ఆవరణలో డిస్ప్లే చేయాలని, అధిక ఫీజులు వసూలు చేసిన పాఠశాల యాజమాన్యాలపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హెచ్చరించారు.

## జగనన్న సురక్ష సన్నాహక సమావేశం



**బిట్రగుంట, జులై 20 ప్రభాతవార్త** బోగోలు మండలం ఏనుగులబావిలో ఈ నెల 21వ తేదిన జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై గురువారం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహాశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశమై కార్యక్రమంపై చర్చించారు. 21వ తేదితో మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తవుతుందని జువ్వలదిన్నె, ఏనుగులబావి సచివాలయాలలో ఈ కార్యక్రమం వుంటుందని ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు ఇప్పటికైనా పరిష్కరించాలి




**కావలి, జులై 20 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా నెరవేర్చి పరిష్కరించాలని సిఐటియు, కార్మిక నేతలు డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం సిఐటియు అనుబంధ పారిశుద్య కార్మికులు, మహిళా కార్మికులు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్య, నాయకులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు, కార్మిక యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, మహిళా నేతలు పల్లిపాటి అనిత, అప్పడి జ్యోతి, దేవరపల్లి పార్వతమ్మ, చేవూరి సునీత, లక్ష్మికాంతమ్మలు పాల్గొని మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలన నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కార్మికుల పర్మినెంట్ హామీని నెరవేర్చలేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయలేదన్నారు. నాలుగైదేళ్లుగా డైలీ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులను ఔట్‌సోర్సింగ్‌లో చేర్చలేదన్నారు. పనిముట్ల వస్తువులు ఇవ్వలేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. మున్సిపల్ కార్మికులపై పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. క్లాప్ డ్రైవర్లుగా చేస్తున్న వారికి తక్కువ జీతాలు ఇస్తున్నారన్నారు. వారికి 18 వేల 500 రూపాయలు వేతనాలు చెల్లించాలన్నారు. డైలీ కార్మికులకు ఇవ్వాల్సిన మూడు నెలల జీతాలను వెంటనే ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి కార్మికుల హామీల్ని నెరవేర్చకపోతే దశల వారి పోరాటాలు చేస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు.

## దివ్యాంగుల హక్కుల సాధనకై ఆగస్టు 2న ఛలో ఢిల్లీ



**కావలి రూరల్, జులై 20 ప్రభాతవార్త** దివ్యాంగుల హక్కుల సాధనకై ఆగస్టు 2వ తేది జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకట్రావు తెలిపారు. ఆయన గురువారం కావలిలో మాట్లాడారు. అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేది నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులను కలిసి దివ్యాంగుల హక్కులను నెరవేర్చాలని వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నుండి స్థానిక సంస్థల ఎన్నికల వరకు దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. దివ్యాంగులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలన్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఎంప్లాయిమెంట్‌లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థలాలు ఇచ్చి ఇళ్లు దివ్యాంగులకు కట్టించి ఇవ్వాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. దివ్యాంగులకు ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి దివ్యాంగుడికి అన్ని వసతులు కల్పించాలన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు ఇనాయిత్ హుస్సేన్, దివ్యాంగులు పాల్గొన్నారు.

## కావలి మున్సిపల్ న్యాయ సలహాదారునిగా కృష్ణమోహన్



**కావలి, జులై 20 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ న్యాయసలహాదారునిగా గూడల కృష్ణమోహన్‌ను నియమించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ కిరణ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని న్యాయవాది గూడల కృష్ణమోహన్ అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కు పూలబొకె అందజేసి కృష్ణమోహన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ బాబురావులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి హిమాలయ క్రీమ్ క్లెన్నింగ్ బేబీప్రొడెక్ట్

**నెల్లూరు, జులై20 ప్రభాతవార్త-విద్య** ప్రముఖ వెల్నెస్ బ్రాండ్స్‌లో ప్రదానమైన తమ సంస్థ నుండి బేబికేర్ రేంజ్ నుండి క్రీమ్ క్లోనింగ్ బేబీ బార్కి నూతన ప్రొడెక్టును మార్కెట్‌లోకి విడుదల చేయటం జరిగిందని హిమాలయ వెల్నెస్ కంపెనీ బేబీ కేర్ విభాగం డైరెక్టర్ ఎస్‌వి. చక్రవర్తి తెలిపారు. గురువారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతనంగా విడుదలైన క్రీమ్ క్లెనింగ్ బేబీ బార్కులో పిహెచ్. 5.5తో కొబ్బరి పాల ప్రోటీన్ మరియు ఇతర సహజ పదార్థాల మిశ్రమం, పోషకాలతో సుసంపన్నమైన నూతన జోడింపులతో ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ బేబీ బార్ను ప్రత్యేకంగా నవజాత శిశువులు, సున్నితమైన చర్మం కలిగిన శిశువుల కోసం 5.5 పిమెచ్చాలోన్నో రూపొందించటం జరిగిందన్నారు. ఇది 100కి నూరుశాతం సబ్బు రహితంగా ఉంటుందని, సహజసిద్ధమైన మాయిశ్చరైజర్ల సుగుణాలు ఇందులో ఇనుమడింప చేశారమన్నారు. నవజాత శిశువుల చర ్మ రక్షణ కోసం ఇటువంటి పరిశోధనాత్మక ప్రొడెక్టును మార్కెట్‌లోకి తీసుకువచ్చినందుకు మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. తమ సంస్థ తయారుచేసే వస్తువులు అన్నీ శిశువు అవసరాలను దృష్టిలోఉంచుకుని వారిని ఎటువంటి హానీ కలిగించటని విధంగా రూపొందించటం జరుగుతుందని స్పష్టంచేశారు. తమ నూతన ప్రొడెక్టును కూడా ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుడు నవీన్‌ని చిత్రహింసలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




**కావలి, జులై 20 ప్రభాతవార్త** గిరిజనుడు నవీన్‌పై మూత్రం పోసి చిత్రహింసలకు గురిచేసిన వారిపై వెంటనే రౌడీషీట్ ఓపెన్ చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. ఈ చర్యల్ని నిరసిస్తూ గురువారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కావలి పట్టణ జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం ఒంగోలులోని ప్రకాశంనగర్‌లో గిరిజనుడు మోతు నవీన్‌పై కొందరు క్రిమినల్స్ మూత్రం పోసి చిత్రహింసలకు గురిచేసి ఆ వీడియోని వైరల్ చేయడం దుర్మార్గమన్నారు. ఇటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు గైకొనాలన్నారు. దళిత, గిరిజనులను హత్య చేసిన వారిని హీరోలుగా చూపించడం అత్యంత ఘోరమైన చర్య అన్నారు. దీనివల్ల రోజురోజుకు అత్యాచారాలు ఎక్కువైపోతున్నాయన్నారు. పది రోజుల క్రితం ఒక బిజెపి కార్యకర్త గిరిజనుడిపై మూత్రం పోసాడని దీనిపై నాయకులు స్పందించారన్నారు. నిందితుడిని జైలు పెట్టడం కాకుండా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ బాధితుడి కాళ్లు కడిగి జరిగిన అవమానంపై చింతిస్తున్నానని చెప్పారన్నారు. అయితే సియం జగన్‌రెడ్డి, హోం మంత్రి వనిత ఇద్దరు పగలబడి నవ్వడం దుర్మార్గమన్నారు. దళితులు, గిరిజనులపై అత్యాచారాలు చేస్తే నవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ముక్కు మోహన్‌రావు, చౌటూరు వెంకట రత్నం, ఎమ్మార్పీఎస్ నేత జరుగుమల్లి విజయరత్నం, పి.అశోక్, వేణు, బొంగులూరి శ్రీనివాసులు, జెడ్డా వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందించేందుకే జగనన్న సురక్ష



**పెనుబర్తి(రాపూరు), జూలై20ప్రభాతవార్త** రాష్టంలోని ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిజగనన్న సురక్ష పథకాన్ని ఏర్పాటు చేసినట్లు యంపీటీసి సభ్యురాలు మాదమాల లక్ష్మీ కుమారితెలిపారు. గురువారం రాపూరు మండలంలోని పెనుబర్తి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సచివాలయం పరిధిలోని పలువురుకి వారికి అవసరమైన 11 రకాలైన వివిధ రకాలైన ధృవీకరణ పత్రాలనుఆందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పలు రకాలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. కోన్ని సంకేతిక కారణాలతో పలువరు ఈ సంక్షేమ పధకాలకుఅనర్హులుగా వున్నారన్నారు. దీంతో వారిని ఈ పథకాలలో అర్హులుగా చేర్చేందుకు అవసరమైన ధృవీకరణ పత్రాలను అందించేందుకు ఈ జగనన్న సురక్ష పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్ బులగాకుల ఆనంద్ రెడ్డి, మాజీ సోసైటీ వైస్ ఛైర్మన్ బండి శ్రీనివాసుల రెడ్డి, యంపీడీఓ ఆప్పాజీ, నీటిపారుదల శాఖ ఎఇ సర్దార్, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గోన్నారు.

## 12 మంది పేద పిల్లలకు పుస్తకాలు అందజేసిన బెస్ట్ వాకర్స్



**కావలి, జులై 20 ప్రభాతవార్త** కావలి పట్టణ రామమూర్తిపేటలోని జేమ్స్ చిల్డ్రన్స్ హోమ్‌కు చెందిన 12 మంది పేద పిల్లలకు కావలి బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ పుస్తకాలు గురువారం అందజేసింది. ఈ కార్యక్రమంలో ఈ అసోసియేషన్ అధ్యక్షులు, విశ్రాంత ఎస్ఐ టి.వి.శేషయ్య పిల్లలకు పుస్తకాలు అందజేసి మాటాడారు. మానవ సేవే మాధవ సేవగా భావించి బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ గత ఎంతోకాలంగా పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. చదువుకు పెద్దపీట వేశామన్నారు. 8 వేల రూపాయలు విలువ చేసే పుస్తకాలు, వంట సామాగ్రి అందజేశామన్నారు. పేదలకు వైద్యం, విద్య తదితర సహాయం చేస్తున్నామన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రమేష్, సభ్యులు బి.శ్రీనివాసులు, రామమూర్తి, నరేంద్రకుమార్, హరిబాబు, భాస్కర్‌నాయుడు, ఎలక్ట్రికల్ శ్రీనివాసులు, ప్రేమ్‌కుమార్, వెంకయ్య, పాల్గొన్నారు.

## 23న డీలర్ల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

**బిట్రగుంట, జులై 20 ప్రభాతవార్త** రాష్ట్రంలోని రేషన్ డీలర్ల భద్రత, భరోసా కోసం నిర్వహించే రాష్ట్ర రేషన్ డీలర్ల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సుదర్శన రమేష్ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన బోగోలులో రేషన్ డీలర్ల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు డీలర్లని సమాయత్తం చేసే కార్యక్రమంలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో వచ్చిన మార్పుల కారణంగా రేషన్ డీలర్లకు భద్రత, భరోసా హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఇందుకోసం ఈ నెల 23వ తేదిన విజయవాడలో జరిగే రాష్ట్ర డీలర్ల ఆత్మీయ సమావేశంలో పలువురు ప్రభుత్వ పెద్దల్ని ఆహ్వానించి తమ సమస్యల పరిష్కారం కోసం అజెండాను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా నుండి సుమారు 1500 మందికి పైగా రేషన్ డీలర్లు ఈ సమావేశానికి తరలిరానున్నట్లు ఆయన తెలిపారు. డీలర్ల ఆత్మగౌరవం కోసం ఉద్యోగ భద్రత, భరోసా వంటి 9 సమస్యలపై అజెండా రూపొందించి పరిష్కారం కోసం పోరాడుతున్నందున దీన్ని జయప్రదం చేయాలని అన్ని మండలాలు తిరిగి కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## జడ్పీ ఛైర్మెన్‌కు ఘన సన్మానం



**వింజమూరు, జులై20ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆనం అరుణమ్మను గురువారం జడ్పీటిసిసభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్యలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వింజమూరులో జరిగే జగనన ్న సురక్ష కార్యక్రమానికి వింజమూరుకు వచ్చిన సందర్భంగా స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆనం అరుణమ్మను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మండల అభివృద్ధి కి జిల్లా పరిషత్ నుండి నిధులు కేటాయించాలన్నారు. మండలంలోని పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**మర్రిపాడు, జులై20ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే సదుద్దేశంతో జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని స్థానిక తహసిల్దార్ ఆనందరావ్ పేర్కొన్నారు. మర్రిపాడు మండలం డిసిపల్లి సచివాలయంలో స్థానిక సర్పంచ్ రేవూరు సుప్రజా గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 11రకాల సేవలను ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. గ్రామ వాలంటీర్ల ద్వారా గృహాలను సర్వే చేసి కుటుంబీకులకు అవసరమైన సర్టిఫికేట్లను తయారు చేసి పంపిణీ చేస్తారన్నారు. డిసిపల్లి సచివాలయ పరిధిలో 915కుటుంబాలుండగా 695కుటుంబాలకు సంబంధించిన సుమారు 700సర్టిఫికేట్లను లబ్ధిదారులకు పంపిణీచేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఎన్నో రకాల సర్టిఫికేట్లు అవసరమై ఉన్నందున జగనన్న సురక్ష పథకంలో పంపిణీ చేస్తున్న ఈ సర్టిఫికేట్లు అవసరమైన లబ్ధిదారులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం వివిధరకాల సర్టిఫికేట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు ఇన్‌చార్జ్ ఎంపిడిఓమస్తాన్‌ఖాన్ , మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి , ఉపాది హామీ ఎపిఒ సునీల్‌కుమార్ , డిసిపల్లి సచివాలయ కన్వీనర్లు, సచివాలయ కార్యదర్శి అవినాష్ , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్ సన్మానించిన దొడ్డపనేని



**నెల్లూరు జులై 20, ప్రభాతవార్త-వైద్యం** ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడ్డ దొడ్డపనేని రాజానాయుడు నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్, టీడీపీ నేత అబ్దుల్‌జలీల్‌లను హరనాథపురంలోని అజీజ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని గజమాల, శాలువా కప్పి సత్కరించాడు. ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి ప్రోత్సాహించినందుకు అబ్దుల్‌అజీజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. వారితోపాటు నాయకులు మన్నెం పెంచల నాయుడు, పొత్తూరి శైలజ, కనపర్తి గంగాధర్, చెంచయ్య, రమణయ్యనాయుడు, అస్లాం, ఖదీర్, దావూద్, జగన్, భాస్కర్‌నాయుడు, మునిశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రతి కుటుంబానికి సేవలు




**సైదాపురం జులై 20 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సేవలు అందించడం జరుగుతుందని తహసిల్దారు ఎం శ్రీనివాసులు ,ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని తుమ్మల తలుపూరు, వేమలచేడు, సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్య క్రమం శుక్రవారం నిర్వహించారు. గత ఏడు రోజులుగా సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన సేవలు నమోదు చేసుకొని వారికి ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు దృవీకరణ పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ఏఒ పురుషోత్తమ్ శివకుమార్, ఏఇ పిఆర్ దయాళ్, డిప్యూటి తహసిల్దారు అనురాధ, జడ్‌పిటిసి సభ్యులు చిత్తలూరు పోలయ్య, గ్రామ సర్పంచ్‌లు చెమిర్తి జనార్దన్‌రాజు, ఆవుల హరిత, వైస్ ఎంపిపి బాస్కర్‌రావు, ఎంపిటిసి సభ్యులు ఈశ్వర్‌రాజు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసులు, జిలానీ బేగ్, రిసర్వే డిటి ప్రసాద్, విఆర్‌ఒలు మునిరాజా, రఘు, నాయకులు కొమ్మి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## మోడీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం అభివృద్ధి పథం వైపు పరుగులు తీస్తోంది



**కావలి, జులై 20 ప్రభాతవార్త** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని బిజెపి మహిళా నేతలు తెలిపారు. మోడీ తొమ్మిదేళ్ల విజయోత్సవంలో భాగంగా గురువారం బిజెపి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కావలి పాతవూరులోని కృష్ణుడు బొమ్మ సెంటర్ నుంచి సత్యసాయి ఆలయం వరకు బిజెపి మహిళా నేతలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మోడీ పాలన, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, మాజీ అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఉదయలక్ష్మి, కిసాన్ మోర్చ అధ్యక్షులు తిరుపతిస్వామి, ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎస్సీ మోర్చ కార్యదర్శి విజయకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాది పనులను వేగవంతం చేయాలి



**మర్రిపాడు, జులై20ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో ఉపాదిహామీ పనులను వేగవంతం చేయాలని జిల్లా డ్వామా పిడి డి.వెంకట్రావ్ కోరారు. మండలంలోని ఖాన్‌సాహెబ్‌పేటలో జరుగుతున్న ఉపాదిహామీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాది పనులకు వెళ్ళే కూలీలకు దినసరి 270రూపాయలు కూలి చెల్లించాలన్నారు. ఇందుకు అనుగుణంగా కూలీలందరూ ఉదయాన్నే పనుల ప్రదేశానికి వెళ్ళి ఆరోజు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వందరోజులు పనులు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. వికలాంగులకు పనులు చేసేందుకు అనుగుణంగా పనులను మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లోని కూలీలందరూ ఉపాది పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మర్రిపాడు మండలంలో ప్రస్తుతం 3200మంది కూలీలు ప్రతినిత్యం ఉపాదిపనులకు వెళుతున్నారని ఈ సంఖ్యను మరింత పెంచేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని స్థానిక ఎపిఒ సునీల్‌కుమార్‌ను పిడి ఆదేశించారు. పిడి వెంట ఇన్‌చార్జ్ ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ , ఉపాదిహామీ సాంకేతిక నిపుణులు కడెం వంశీ, డిసిపల్లి ఉపాదిహామీ క్షేత్రసహాయకుడు చిట్టెం వెంకటేశ్వర్లు ఉన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం



**వరికుంటపాడు, జూలై 20, ప్రభాతవార్త** : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమె ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని మండలపరిషత్ ఉపాధ్యక్షులు దేవనబోయిన మధు, సోసైటి అధ్యక్షుడు కామెపల్లి వెంకటరత్నంలు అన్నారు. మండలంలోని విరువూరులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ మధు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా, కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని కొనియాడారు. గ్రామ వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థల ద్వారా ఇంటి వద్దకే పరిపాలన అందిస్తున్నారు. అనంతరం సచివాలయ పరిధిలో 1060 వివిధ రకాల సేవలకు సంబంధించి లబ్దిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ విజయ్ భాస్కర్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున, నార్తు కొండాయపాళెం సర్పంచ్ కాలె రమణమ్మ, విరువూరు ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్‌రెడ్డి, నాయకులు గంగవరపు పుల్లయ్య నాయుడు, వెంకటేశ్వర్లు రెడ్డి, యర్రగుంటి నాగిరెడ్డి, మూలె వీరారెడ్డి, మానం మస్తానయ్య, ఎల్ఐసి నారాయణ, పంచాయతీ కార్యదర్శులు ఇంతియాజ్ భేగం, విష్ణువర్ధన్ రెడ్డి, హౌసింగ్ వర్కుఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, ఉపాధి ఈసిహజరత్ నాయక్, విఆర్ఓ పిడుగు నారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



**తోటపల్లిగూడూరు, జూలై 20, ప్రభాతవార్త** మండలంలోని చిన్నపల్లిపాలెం ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల విషయంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ప్రధానంగా యువత చెడు మార్గంలో తమ ప్రాణాలకు ముప్పు తెచ్చు కుంటున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ బాలకృష్ణ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల ప్రమాదంపై, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్‌పై వివరించారు. ఎటువంటి తప్పులు తాము చేయమని చేసేవారిని క్షమించమని ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రలితాలు వివరించారు. మాదక ద్రవ్యాల కలిగి ఉన్నా, రవాణా చేసినా, అమ్మినా, కొనుగోలు చేసినా అట్టివారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని మాదక ద్రవ్యాల సమాచారం గురించి గవర్నమెంట్ టోల్‌ఫ్రీ నెంబరు 14500కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇచ్చిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇటీవల కాలంలో భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాల్సిన యువత చెడు స్నేహల కారణంగా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై విద్యార్థులు అవగాహన ద్వారా యువతలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. మాదకద్రవ్యాల భారిన పడి నష్టపోయిన ఉదంతాలను గణాంకాలతో వివరించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి సంస్కారవంతులుగా ఎదిగి ఉన్నత స్థితికి వచ్చి తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తవంగల్లుగ్రామంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమం



**కొడవలూరు జూలై20 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అబివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలియజేశారు. కొడవలూరు మండలం, కొత్తవంగల్లు గ్రామ సచివాలయ పరిదిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల అధికారులు, గ్రామ కార్యదర్శి మరియు సచివాలయం సిబ్బంది జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పాల్గోన్నారు. . ఈ కార్యక్రమంలో అయన సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు, వాటి కారణాలను పరిశీలించి వాటికి సంబంధించిన సర్టిపికేట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీలకు అతీతంగా పేద, బడుగు బలహీన ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని పెర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం మని తెలియజేశారు. అంతేకాక అయనకు సచివాలయం వ్యవస్థ మరియు వాలంటీర్ల వ్యవస్ల రెండూ రెండు కళ్ళు అని వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకతోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాదేవి, ఎంపీడీవో సుబ్రమణ్యం, ఎంపిపి గాలిజ్యోతి, ఎస్సై జి. సుబ్బారావు, డిటి మల్లికార్జున్, ఇవోపిఆర్‌డి నాగరాజు, గ్రామ కార్యదర్శి షబ్బీర్, విఆర్ఓ ఎంపీటీసీ నంబూరి ప్రసాద్, వైసీపీ ఇన్‌చార్జ్ చెక్క మనోహర్, సచివాలయం కన్వీనర్ వెంకటేశ్వర్లు, కొత్తవంగల్లుగ్రామ సర్పంచ్ సింధు, పాతవంగల్లు సర్పంచ్ లక్ష్మీబాయి, మండల నాయకులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గోన్నారు.

## వారంలోగా బర్త్ సర్టిఫికేట్లు పూర్తి కావాలి



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో మొత్తం అన్ని గ్రామాలకు సం బంధించి 274 బర్త్ సర్టిఫికేట్లు ఇవ్వాల్సి ఉందని, వాటికి సంబంధించి వారంలోగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ డీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, ఐసీడీఎస్ సూ పర్‌వైజర్లు వారి వారి పరిధిలో ఇంకా ఎవరికైనా బర్త్ సర్టిఫికేట్లు ఇవ్వాల్సి ఉంటే వారి వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఆదినారాయ ణరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఆధిక, ప్రసన్నలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## వరిగొండలో జగనన్న సురక్ష

**తోటపల్లిగూడూరు, జూలై 20, ప్రభాతవార్త** మండలంలోని వరిగొండ బిట్ వన్ సచివాలయ పరిధిలో, గురువారం స్థానిక వైకాపా నేత గూడూరు విష్ణు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు, కామిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లిపూడి సునీల్‌రెడ్డి, తమ తమ సందేశ్యాలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో మండలంలోని గ్రామాల్లో 87శాతం సురక్ష సర్వే జరిగి అగ్రభాగాన ఉందన్నారు. ఇటీవల జనసేన నేత, పవన్ కళ్యాణ్ నిత్యం ప్రజా క్షేత్రంలో పనిచేసే వాలంటీర్లను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. సురక్ష సర్వే ద్వారా విలువైన అనేక సర్టిఫికేట్లను అందించినట్లు వారు తెలిపారు. తహశీల్దార్ హమీద్, ఎంపీడీఓ హేమలత, ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి మాట్లాడుతూ వరిగొండ బిట్-1 ద్వారా 699మందికి సర్టిఫికేట్లను అందించినట్లు తెలిపారు. స్థానిక సర్పంచ్ ఈగ సుబ్బంత్నమ్మ, ఎంపీటీసీ కోట అనూష, కోట శేఖర్‌రెడ్డి, చిల్లకూరు ప్రవీణ్‌రెడ్డి, కోసూరు రవీంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి, శ్రీధర్ చౌదరి, స్థానిక నేతలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష మంచి కార్యక్రమం



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మదిలో నుంచి వెలువడిన జగనన్న సురక్ష ద్వారా ఇప్పటికే 11 రకాల సర్టిఫికేట్లను ఉచితంగా లబ్దిదారులు పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న గ్రామ సచివాలయం-2లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్‌లు పొందాలన్నా, ఇటువంటి సర్టిఫికేట్లు రావాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దానికి తోడు ఒకరికి పింఛన్ ఇవ్వాలంటే ప్రస్తుతం పొందుతున్న వారు మరణిస్తేనే పింఛన్ వచ్చేదని, ప్రస్తుత జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హత కలిగి ఉంటే పార్టీలకతీతంగా పింఛన్‌లు అందిస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు లబ్దిదారుల ముంగిటికే చేర్చేలా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు పవన కళ్యాణ్ ఎన్ని పగటి వేషాలు వేసినా ప్రజలు వారి మాటను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఇప్పటికే ప్రజలు ఎంపిక చేసుకున్నారన్నారు. ప్రజలు కూడా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలను బేరీజు వేసుకుని ఎన్నికల్లో అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ ద్వారా కరోనా సమయంలో వారు చేసిన సేవలు నిరుపమానం అన్నారు. అటువంటి వ్యవస్థను పవన్‌కళ్యాణ్ విమర్శించడం ఎంతవరకు సబబన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను మిగతా రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుని తమ రాష్ట్రంలో అమలు చేసేలా చర్యలు చేపడుతున్నారని, జగన్‌మోహన్‌రెడ్డి ఏఊ పథకం చేపట్టిన అది ఒక చరిత్రే అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా మరలా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎమ్మెల్యేలకు పూర్తిగా తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్ ప్రసంగించారు. అనంతరం 11 రకాల ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీడీవో శ్రీహరి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, కృష్ణయ్య, ఉపసర్పంచ్ మైనుద్దీన్, సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సచివాలయ కార్యదర్శి కామాక్షి చందన, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు ప్రజలు కూడా సహకరించాలని ఈవోపీఆర్డీ ఆదినారాయణ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీ, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తా చెదారాలను తమ ఇష్టానుసారంగా ప్రజలు ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడాలి



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్నవారు మందుల వాడకం విషయంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా వాటిని వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ సచివాలయం-3 పరిధిలో గురువారం ఆయన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో చిన్నారుల ఆరోగ్యం పట్ల సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎవరైనా చిన్నారులు వయస్సుకు తగ్గ బరువు లేకపోయినా అటువంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యే సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ప్రత్యేక ఓటర్ నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 21వ తేది నుంచి నెల రోజుల పాటు ప్రత్యేక ఓటు హక్కు నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఇందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆమె కోవూరుకు సంబంధించిన అన్ని రాజకీయ పార్టీలతో ఈ ఓటరు నమోదుకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించి సంబంధిత పార్టీలు కూడా తమ ఏజెంట్‌లను ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఓటరు నమోదు, మృతిచెందిన వారి వివరాలను పరిశీలించి వాటిని తొలగించడం , తదితర విషయాలకు సంబందించి బీఎల్‌వోలు కూడా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఎవరి ఓటు తొలగించాల్సి ఉన్నా వారికి నోటీసు ఇచ్చే తొలగించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపడతామని , ఇందుకు రాజకీయ పార్టీలు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, వివిధ పార్టీల నాయకులు ప్రసాద్, యస్థాని, మల్లారెడ్డి, శ్రీనివాసులు, అశోక్, తదితరులు ఉన్నారు.

## పొగాకు ఆరోగ్యానికి హానికరం

**నెల్లూరు జూలై 20, ప్రభాతవార్త-వైద్యం** పొగాకు వాడకం వల్ల ఆరోగ్యానికి హానికరమని మెడికల్ అధికారిణి డాక్టర్ ధనలక్ష్మి పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆత్మకూరు బస్టాండు సమీపంలో జాతీయ పొగాకు నియంత్రణలో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంటు డ్రైవ్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకంతో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగత్రాగడం నిషేదమని, 18 ఏళ్ళలోపు పిల్లలకు ఎటువంటి పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదన్నారు. విద్యాసంస్థల ప్రాంగణంలో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేదమని, అమ్మితే వారిపై జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిపి సోషల్ వర్కర్ ఎం హాసిని, సూపర్‌వైజర్ జి వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ కృష్ణవేణి, యుహెచ్‌సి మంజుల, యుహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



CHANGE OF NAME
I, POTTI NAGARAJA KUMARI, (Old Name)
W/o.GURRAM VENKATA SIVAKUMAR,
resident of Kavali Town, Kavali Muncipality &
Mandal, SPSR Nellore District, Andhra Pradesh
I have changed my name from
POTTI NAGARAJA KUMARI to
GURRAM VYSHNAVI (New name)
W/o. GURRAM VENKATA SIVAKUMAR,
Hence forth i will be known as
GURRAM VYSHNAVI
will be applicable for all purposes

**కోవూరు జూలై 20 ప్రభాతవార్త** : జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఇటీవల ప్రభుత్వం అమలు చేసి మెనూ వసతి గృహాల్లో నెలకొన్న పలు సమస్యలను ఇటీవల కాలంలో రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని రాష్ట్ర సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. కోవూరు ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో గురువారం కోవూరు ఏఎస్‌డబ్ల్యూగా నూతనంగా పదవి చేపట్టిన తిరుపతయ్య అభినందన సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసిన మెనూ విషయంలో పలు సమస్యలు ఉన్నాయని, ఈ విషయాన్ని కూడా సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి అపయింట్‌మెంట్ తీసుకుని ఆయనను కూడా ప్రత్యేకంగా కలుసుకుని సంక్షేమ వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై ఆయన దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. జిల్లాలో కోవూరు మండలానికి సంక్షేమ వసతి గృహాల్లో మంచి పేరు ఉందని, దానిని అదేవిధంగా ఉండేలా ప్రస్తుతం బాధ్యతలు స్వీకరించిన తిరుపతయ్య దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గూడూరు ఏఎస్‌డబ్ల్యూ మనోజ్, జిల్లా సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షుడు రాంబాబు, సంక్షే మాధికారులు వెంకటయ్య, వెంకట్రావు, నాగరాజు, పద్మ, సుప్రజ, తదితరులు పలు సూచనలు చేశారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం



**తోటపల్లిగూడూరు, జూలై 20, ప్రభాతవార్త** మండలంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సౌత్ ఆములూరు నందు గురువారం అకాడమీ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ తిరుపతి వారిచే పర్యావరణ పరిరక్షణ విద్యార్థుల బాధ్యత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. సేవ్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పై కార్యక్రమంలో డి.అశోక్‌కుమార్, డాక్టర్ వి.లోకేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని విద్యార్థులకు చక్కగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ భాషా మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశ నుంచే మన పరిసరాలను మనమే కాపాడుకోవాలనే సంకల్పంతో క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగేలా ప్రభుత్వం నేడు పాఠ్యపుస్తకాలు రూపొందించి ఉన్నారని, వాటిని విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని, తదుపరి విద్యార్థులను ఎకో -క్లబ్‌లుగా విభజించి వారికి పర్యటన పరిరక్షణపై పూర్తి అవగాహన కల్పించాలని పాఠశాల ఉపాధ్యాయులకు మొక్కల పరిరక్షణ గురించి ప్లిలలకు చక్కగా వివరించారు.

## మిషన్ ఇంద్ర ధనుస్సుపై ప్రత్యేక దృష్టి



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త** : మిషన్ ఇంద్ర ధనుస్సులో భాగంగా కోవూరులోని మూడవ సచివాలయం పరిధిలో గురువారం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో కె. నరసమ్మ, ఎంపీహెచ్‌ఎస్ ఇలియాజ్, బి. ఉమామహేశ్వరిలు ప్రత్యేకంగా రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం లోపు బాలబాలికలు అందరికీ సంపూర్ణ టీకా కార్యక్రమాన్ని వేయాలన్నారు. ఇంకా ఎవరైనా ఈ టీకాలు వేసుకోకుండా ఉంటే అటువంటి వారి ఇంటింటికీ వెళ్లి ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది టీకాలు వేయించుకునేలా తగు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బేబి షాలిని, ఎంఎల్‌హెచ్‌పీ బి. పుష్పలత, ఏఎన్ఎం బి. కామేశ్వరి, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## నిత్యావసర ధరలను మహాశక్తిలో తెలియచేద్దాం



**నెల్లూరు జూలై 20, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ అధికారంలోకి రాకమునుపు, వచ్చిన నాటి నుండి నిత్యావసర ధరలు ఎలా పెరిగాయో చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమం ద్వారా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని మహిళలకు తెలియచేయాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళాశక్తి కార్యక్రమంపై మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మహిళాశక్తి అనే అద్భుతమైన కార్యక్రమానికి రూపకల్పన చేశాడన్నారు. ఆ కార్యక్రమాన్ని రూరల్ చేపట్టిన వైసీపీ ధరల పెంపుపై మహిళల్లో ఆ పార్టీపై చాలా అసంతృప్తిలో ఉన్నారని ధరల పెంపు గురించి పూర్తిస్థాయిలో మహిళలకు వివరిస్తే టీడీపీకి అనుకూలంగా వారు మారుతారని, అదే సమయంలో చంద్రబాబు అధికారంలోకి వస్తే గతంలో మహిళలకు మేలు చేశాడో వివరించాలన్నారు. చంద్రబాబు సీఎం అయితే ఏపీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయని తెలియచేయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ళ విజేతరెడ్డి, పనబాక భూలక్ష్మి, కప్పిర రేవతి, వనజారెడ్డి, బూడిద సుప్రజ, కరణం మంజుల, చెక్క అహల్య, షేక్ వహీద, చేజర్ల కవిత, మమతారెడ్డి, తోట శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త** : సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సంబంధిత సంక్షేమాధికారులు ఆదర్శంగా తీర్చిదిద్దడమే కాకుండా విద్యార్థులను కన్నబిడ్డలుగా చూసు కోవాలని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్యఏర్కొన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో కోవూ రు, ఇందుకూరుపేట, తోటపల్లి గూడూరు మండలాల పరిధిలో ఉన్న సంక్షేమాధికారులతోగురువారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవి ధంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ప్రభుత్వం ఇచ్చిన మెనూను సక్రమంగా అమలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూరుశాతం ఫలితాలు సాధిం చాలనే లక్ష్యంతో ప్రతి సంక్షేమాధికారి ముందుకు సాగాలన్నారు.. ఈ సమీక్షలో మూడు మండలాల పరిధిలో ఉన్న సంక్షేమాధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కోవూరు ఏఎస్‌డబ్ల్యూగా బాధ్యతలు స్వీకరించితిరుపతయ్యను శాలువా, బొకేతో ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలోరాష్ట్ర సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమాం గూడూరు ఏఎస్‌డబ్ల్యూ మనోజ్, జిల్లా సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షుడు రాంబాబు, సంక్షేమాధికారులు వెంకటయ్య, వెంకట్రావు, నాగరాజు, పద్మ, సుప్రజ, తదితరులు ఉన్నారు.

# అదనపు పారిశుధ్య సిబ్బందితో డీ సిల్టేషన్ పనులను చేపట్టండి



**నెల్లూరు, జూలై 20, ప్రభాతవార్త** వర్షాకాలపు ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్‌లలో డ్రైను కాలువల్లో పూడిక తీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పారిశుధ్య సిబ్బందితో డీ సిల్టేషన్ పనులను నిర్వహించాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 22వ డివిజన్, బీవీ నగర్ ప్రధాన రోడ్డు, కేఎన్‌ఆర్ హైస్కూల్ రోడ్డు, జనశక్తి నగర పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమీషనర్ గురువారం ఉదయం 6.30గంటలకు పర్యవేక్షించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడిక తీత పనులను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ సిల్టు వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దోమల నియంత్రణకై ఫాగింగ్, డ్రైను కాలువల్లో ఆయిల్ బాల్స్ పిచికారి చేయాలని సూచించారు. జనశక్తి నగర్‌లోని స్మశాన వాటిక పరిసరాలను శుభ్రం చేసి పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్‌టు డోర్ చెత్త సేకరణలో వాహనాలకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, నగర పాలక సంస్థ ఆరోగ్యఅధికారి, సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలను అందించాలి

**నెల్లూరు జూలై 20, ప్రభాతవార్త-వైద్యం** వ్యాధి నిరోధక టీకాలను తల్లిబిడ్డల కందించి మరణాంతక వ్యాధుల నివారణకు కృషి చేయాలని ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ రీజినల్ మేనేజర్ డాక్టర్ మేజర్ డీజే బోరాహ్ ఆదేశించారు. మిషన్ ఇంద్రధనుష్ క్షేత్రస్థాయిలో వ్యాధి నిరోదక టీకాల సేవలు తల్లిబిడ్డలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుకోవడానికి, క్షేత్రస్థాయి పరిశీలనకు గురువారం డాక్టర్ బోరాహ్ నగరానికి వచ్చారు. అందులో భాగంగా నగరంలోని కిసాన్‌నగర్,



యుపిహెచ్‌సీ సెంటర్ ప్రాంతంలో ఆయన పర్యటించి, తల్లిబిడ్డల ఆరోగ్య రికార్డులు, రిజిష్టర్లను తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో అందిస్తున్నారా లేదా అనే పలువురు తల్లులను అడిగితెలుసుకున్నారు. జిల్లాలో పటిష్టంగా ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిశ్చంద్రసతీష్, డిపిఎంఒ డాక్టర్ సెలీనాకుమారి, డిఐఒ డ్కాటర్ సునీల్‌లు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసమే సంక్షేమ కార్యక్రమాలు

**కందుకూరు, జూలై 20, ప్రభాత వార్త**



కందుకూరు రూరల్ మండల పరిధి లోని మాచవరం గ్రామ సచివా లయంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11రకాల సేవలను ఉద్దేశించి అందించే బృహత్తర కార్యక్రమం సీఎం జగన్మోహన్‌రెడ్డి సర్కారు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం నెలరోజుల పాటు కొనసాగుతుంది. జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ వరకు అధికారులు సచివాలయ పరిధిలో క్యాంపులు నఇర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను జారీ చేస్తారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మాట్లాడి వారికి అవసరమైన సేవలను అందిస్తారు. క్యాంపు నిర్వహించే రోజున సరైన ధ్రువీ కరణ ప్రతాలతో హాజరైయ్యేలా చైతన్యపరుస్తున్నారు. క్యాంపులోనూ సమస్యలపై అభ్యర్ధనలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. 30రోజుల్లో 15వేల క్యాంపులతో 5.3కోట్ల మంది ప్రజలకు చేరువై ప్రతి గ్రామంలో, ప్రతిఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రం అని చెప్పారు. కందు కూరు మండల ఎంపీపీ ఇంటూరి సుశీల, జెడ్పిటిసి తొట్టెంపూడి అనసూయమ్మ, ప్రభుత్వ అధికారులు, వైసీపీ ముఖ్య నాయకులు, కన్వీనర్లు, వాలం టీర్లు, గృహసారధులు, ప్రజలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని సమస్యలపై కలెక్టర్‌కు వినతి

**ఆత్మకూరు, జులై20ప్రభాతవార్త:**



ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం నెల్లూరులో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ్‌కు పలు సమస్యలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మర్రిపాడు మండలం కోనసముద్రం చెరువుకు సోమశిల జలాశయం ఉత్తరకాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు శాశ్వత ఏర్పాట్లు చేయాలని కోరారు. శ్రీకొలను చెరువుకు మరమ్మత్తు పనులకు నిధులు విడుదల చేయాలని, ఆత్మకూరు చెరువుకు నీటి విడుదలను కొనసాగించాలని కోరారు. ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం గ్రామ రైతుల కోరిక మేరకు సోమశిల ఉత్తర కాలువ ద్వారా 0.2టిఎంసిల నీటిని విడుదల చేయాలని దీని ద్వారా వరిపంటసాగుచేసుకునేందుకు అవకాశం ఉంటుందని కోరారు. కొమ్మలేరు వాగు వెడల్పు, అభివృద్ధిపనుల కోసం భూసేకరణ పనులు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఇరిగేషన్‌కు సంబంధించిన స్థలంఓ జిల్లాపరిషత్ హైస్కూల్ నూతన భవనాల నిర్మాణం కోసం అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం నిర్మిస్తున్న జగనన్న కాలనీలో విద్యుత్, తాగునీటి వసతి ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేయాలని, లేఅవుట్ల లెవలింగ్ పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయాలని, శ్రీకొలను గ్రామ ఎస్సీ కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న 34గృహాలకు సంబంధించి నూతన గృహాలు మంజూరు చేయాలని, సంగం మండలం అన్నారెడ్డిపాళెంలో జగనన్న కాలనీకి ఇంటి స్థలాన్ని అందజేసిన భూ యజమానులకు నష్టపరిహారం అందించేయాలని, అనంత సాగరంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు, కమ్యునిటీహాల్, కళ్యాణమండపం ఏర్పాటుకు స్థలాన్ని మంజూరు చేయాలని, సంగం మండలం గాంధీజ నసంఘం, వెంగారెడ్డిపాళెంలలో ఇంటి పట్టాలు మంజూరు చేయించాలని, సంగంలో స్మశాన వాటిక ఏర్పాటుకు 5ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, కొండ పోరంబోకులో ఇళ్ళు నిర్మించుకునేందుకు పొజిషన్ సర్టిఫికేట్లు మంజూరుచేయాలని, చిలకలమర్రి చెందిన పలువురు అగ్నికుల క్షత్రియులకు కులధృవీకరణ పత్రాలు అందించాలని, శంకరనగరం ఎంపిపి పాఠశాలకు కాంపౌండ్‌వాల్ మంజూరు చేయాలని, వింజమూరు మండలంచంద్రపడియవద్దనున్న కెమికల ఫ్యాక్టరీలో తరచూ జరుగుతున్న ప్రనమాదాల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సమీప గ్రామస్తులభ్యర్థన మేరకు కాలుష్య నివారణా నిరోధక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

## ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పనిదినాలు కల్పించాలి

**నెల్లూరు అర్బన్, జూలై 20, ప్రభాతవార్త** ఉపాధి హామీ పథకంలో జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు ఎక్కువగా పనిదినాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యదర్శి సీఎస్ జవహర్‌రెడ్డి సచివాలయం నుంచి వివిధ శాఖల ప్రత్యేక కార్యదర్శులతో కలిసి జిల్లా



కలెక్టర్లతో గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమం, రెవెన్యూ, విద్య, భూసేకరణ, ఉపాధి హామీ, హౌసింగ్, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 67 లక్షల పనిదినాలు కల్పించాల్సి ఉండగా 72 లక్షల పని దినాలు కల్పించి రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉండటం పట్ల గత 15 రోజుల్లో ఎస్సీ, ఎస్టీలకు పాధి హామీ పథకంలో ఎక్కువ పనిదినాలు కల్పించి మంచి ప్రగతి సాధించడం పట్ల పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. గృహ నిర్మాణ పనులను సమీక్ష చేస్తూ పట్టణ గృహ నిర్మాణంలో కూడా జిల్లా ప్రగతి సాధిస్తుందని గృహనిర్మాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. వర్షాకాలం ప్రారంభమైన వెంటనే రోడ్ల పక్కన, కాలువ గట్లపై మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని కార్యదర్శికి వివరించారు. చుక్కల భూములను 22ఏ నుండి తొలగించడానికి ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో 92 గ్రామాలను గుర్తించామని, బ్యాంకుల ద్వారా రుణాలు అందించి యూనిట్లు గ్రౌండ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, డీఆర్వో వెంకట నారాయణమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోవూరులో క్వాలిటీ కంట్రోల్ బృందం తనిఖీలు



**కోవూరు జూలై 20 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో ఇటీవల కాలంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఆర్ డబ్ల్యుఎస్ శాఖ ద్వారా చేపట్టిన పలు నిర్మాణ పనులను గురువారం క్వాలిటీ కంట్రో ల్ డీఈ ఏ. కుమార్ నిశితంగా పరిశీలించారు. మండలంలోని గుమ్మలదిబ్బ, పాటూరు తదితర ప్రాంతాల్లో నిర్మాణం చేపట్టిన వాటర్ ప్లాంట్‌ను జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పలు పనులను వారు నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ ఏఈ ఎం. శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జగదీష్, ఉన్నారు.

## కలిసికట్టుగా కష్టపడి పార్టీని బలోపేతం చేద్దాం

**నెల్లూరు జూలై 20, ప్రభాతవార్త-వైద్యం** కొత్త, పాత అనే తేడా లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దామని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో 24, 24 డివిజన్లకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా, పటిష్టమైన బూత్ కమిటీల నిర్మాణమే మన ధ్యేయంగా పనిచేయాలని శ్రీధర్‌రెడ్డి కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు నెల్లూరు రూరల్‌లో టీడీపీ సిద్ధంగా ఉండాలని ఆయన నాయకులు, కార్యకర్తలను ఉద్ధేశించన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని రమణయ్య, నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, పనబాక భూలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, ఊరందూరు సురేంద్రబాబు జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడమే జగనన్న లక్ష్యం

**వింజమూరు, జులై20ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరూ ఉండకూడదన్న లక్ష్యంతో జగనన్న సురక్ష పథకం ఏర్పాటైందని జిల్లా పరిషత్ చైర్మెన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.



గురువారం వింజమూరు1 సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజం య్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి సేవలందించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. జగనన్నచేపడుతున్న ప్రతి కార్యక్రమం కూడా దేశంలోని అనేక రాష్ట్రాలు ఆచరించేలా ఉన్నాయన్నారు. భారత దేశంలోని 29రాష్ట్రాల్లో ఎక్కడా కూడా మన రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు లేవన్నారు. ఇంటివద్దకే పెన్షన్, రేషన్ అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమపథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఎక్కడా లేని విధంగా 2750రూపాయల పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌అన్నారు. సంక్షేమ పథకాలను ఇంటిముంగి టకే తెచ్చేందుకు మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల వైపు అనేక రాష్ట్రాలు ఆసక్తి కనపరుస్తున్నాయన్నారు. అర్హతకలిగిన వారు ఎవరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని అర్హు లందరికి సమగ్రంగా, సంపూర్ణంగా పథకాలను అందించడమే జగనన్న సురక్ష ప్రధాన ఉద్దేశమన్నారు. గతంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగేవారని, ప్రస్తుతం అధికారులను ప్రజల వద్దకే పంపి వారి సమస్యలను పరిష్కరించేందుకు సుగమం చేశారన్నారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ పరంగా చుక్కల భూముల సమస్యకు ముఖ్యమంత్రి శాశ్వత పరిష్కారం చూపారని, రెవెన్యూ పరంగా అనేక రకాల సేవలను ఇంటివద్దకే అందిస్తున్నా రన్నారన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఇంటా ప్రభుత్వ పథకాలు చేరువుకావాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంతో ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగిరమణయ్య, ఉప సర్పంచ్ మిడదాల జయలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, వనిపెంట హైమావతి, చాకలికొండ ఎంపిటిసి సభ్యులు దేగా వంశీ, సాదం మౌనిక, మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, ముస్లింమైనార్టీ నాయకులు తాటిచెట్ల కాలేషా, ఎంపిడిఒ రాజేష్‌బాబు, వార్డు మెంబర్లు గురవారెడ్డి, హబీబున్నీసా, మున్ని, గణపం రమేష్‌రెడ్డి, ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, గణపం వెంకటమ్మ, వనిపెంట సుశీల, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆనంగి సురేష్, వనిపెంట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

**చేజర్ల, జులై20ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన చేజర్ల మండలం చిత్తలూరులో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ఇవి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. గత ప్రభుత్వాలకు, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా చూస్తే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదరికం చాలా వరకు తగ్గిందన్నారు. అందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడడం, వారి అభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలను చేస్తుండడం జరుగుతుందన్నారు. ప్రతి పథకం లబ్ధిదారులకు నేరుగా అందుతుందా లేదా అని లోతుగా పరిశీలించడం కూడా వైసిపి ప్రభుత్వంలోనే జరుగుతుందన్నారు. చిత్తలూరు సచివాలయాన్ని సందర్శించారు. గ్రామంలోని అర్హులందరికీ అన్ని పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా పథకాలు అందించకుంటే వారి జాబితాలు తయారు చేసి వారం లోగా పథకాలు అందేలా చూడాలన్నారు. సచివాలయంలోని సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. శాఖలవారీగా సమీక్షా నిర్వహించారు. చిత్తలూరులో తెలుగుదేశంపార్టీలో ఉన్న తెల్లబాటి వెంకటకృష్ణ తన అనుచరులతో కలసి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకి మేళతాళాలు, పూల మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై టిడిపి వీడి వైసిపిలో చేరామని, రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి తిరిగి అధికారం చేపట్టబోతుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఉత్తరక్రియలు



కీ.శే. చెన్ను ఆదినారాయణ రెడ్డి గారు
మరణం: 12.7.2023

మా ఇంటి దైవం మమతానురాగాలు పంచిన అమృతమూర్తి, మానవతా విలువలు కలిగి ప్రజాశ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి, ప్రేమానురాగాలు పంచిన మా మార్గదర్శి స్వర్గీయ చెన్ను ఆదినారాయణ రెడ్డి గారు తేది 12.07.2023 బుధవారం నాడు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
అశ్రునయనాలతో... కుటుంబ సభ్యులు, బంధువులు

శిల నిలుపు: తేది 21.07.2023 శుక్రవారం పెద్దకర్మ: తేది 22.07.2023 శనివారం
చెన్ను గార్డన్స్, తానంచర్ల గ్రామం, రాపూరు మండలం, నెల్లూరు జిల్లా.

## జగన్‌మోహన్‌రెడ్డిని ఎదిరించే సత్తా ప్రతిపక్షాలకు లేదు



**ఇందుకూరుపేట, జూలై 20, ప్రభాతవార్త** ఎంతమంది చంద్రబాబులు, పవన్‌కళ్యాణ్‌లు ఇంకా ఎవరైనా కట్టగట్టుకుని ఏకమైనప్పటికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కాలును కూడా కదిలించలేరని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలోని అంకమ్మ సత్రం అరుంధతి వాడ గిరిజనక సంఘంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గృహస్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన నేత పవన్‌కళ్యాణ్ మరో పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులయ్యారని, ప్రజా హృదయాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయారని, ప్రజల ఆశీర్వాదం ఆయనకు మెండుగా ఉందన్నారు. మండల వైకాపా కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, స్థానిక వైకాపా నేతలు, కార్యకర్తలు, పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి - విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, జులై20ప్రభాతవార్త:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తెలుపుతున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌ఔెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మురుగళ్ళ సచివాలయ పరిధిలోని బండారుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షంలో కూడా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గపడపగడపకు వెళ్ళి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా గ్రామ ఎస్టీకాలనీలో పర్యటిస్తున్న సమయంలో మహిళలు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే అధికారులను వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఓదివ్యాంగ మహిళ తనకు సర్టిఫికేట్ మంజూరు చేయాలని విన్నవించగా వెంటనే జిల్ల వైద్యఆరోగ్యశాఖ అధికారులతో ఫోన్‌లో మాటాల్డఇ ఆ మహిళకు సర్టిఫికేట్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో సిసిరోడ్లు, డ్రైన్ల నిర్మాణాలపై పలువురు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులను ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. వర్షాకాలం వస్తున్నందున పారిశుధ్యంపై ప్రనత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పలువురు రెవెన్యూ సమస్యలను, రేషన్‌కార్డుల సమస్యలను విన్నవించగా రెవెన్యూ అధికారులు ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలను నమెదు చేసి జాబితాలను తమకు అందజేయాలన్నారు. అంతకు ముందు గ్రామ వైసిపి నాయకులు కోనేపల్లి సుబ్బారెడ్డి ఇటీవల గుండెఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండడంతో ఆయనున్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, , రూరల్ వైసిపి కన్వీనర్ చిట్మఊరు జితేంద్రనాగ్‌రెడ్డి, రూరల్ జెసిఎస్ కన్వీనర్ ఎం.రాజేంద్రనాయుడు ,స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.